క్లుప్తంగా

కొవ్వొత్తులతో ర్యాలీ



పర్వతగిరి : పహల్గాం మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కాంక్షిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సెంటర్‌లో మౌనం పాటించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్యా విజేందర్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బొక్కల ప్రమోద్, మండల అధ్యక్షుడు గొడుగు వినయ్ మాట్లాడారు. పర్యాటకుల ఉగ్రవాదుల దాడిని ఖండించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మూడు దేవరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్, నాయకులు పిన్నింటి సునీల్‌రావు, కొమ్ము రమేశ్, జూలపల్లి గంగాధర్‌రావు, మల్లికార్జున్, రవీందర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన



నర్సంపేట : పహల్గాం ఘటనను ఖండిస్తూ బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్ వద్ద నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆ పార్టీ జిల్లా నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ మాట్లాడారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు పుల్లూరి స్వామి, నాయకులు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ కూలీల నివాళి



పహల్గాం మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మండలంలోని సూర్యాపేటతండాలో ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలు నివాళులర్పించారు. తొలుత జాతీయ జెండా చేతబూని మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధరావత్ కిషన్, రేషన్ డీలర్ రఘు, కూలీలు మోతీలాల్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.


మేడే ఘనంగా నిర్వహించాలి



నినాదాలు చేస్తున్న మల్లేశం, కార్మికులు

నర్సంపేట : వచ్చే నెల 1న మేడే ఘనంగా నిర్వహించాలని ఏఐఎఫ్‌టీయూ(న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం కోరారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 44 రకాల కార్మికుల చట్టాలను సవరణ పేరుతో నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని విమర్శించారు. లేబర్ కోడ్‌ల అమలుకు వ్యతిరేకిస్తూ కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తొలుత కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నిరసిస్తూ నినాదాలు చేశారు. సమావేశంలో నాయకులు బాబు, సాంబయ్య, సూరయ్య, రమేశ్, రణధీర్, కుమార్, స్వామి, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రేతల అరెస్ట్



చక్కెర పానకాన్ని పారబోస్తున్న సిబ్బంది

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ పరిధిలోని 16వ డివిజన్‌కు చెందిన జాన్‌పాకలోని గుడుంబా తయారీ కేంద్రాలపై పరకాల ఎక్సైజ్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 25 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్ట్ చేశారు. అలాగే గుడుంబా తయారీకి వినియోగిస్తున్న 300 లీటర్ల చక్కెర పానకాన్ని ధ్వంసం చేశారు. దాడుల్లో ఆ శాఖ సీఐ తాతాజీ, ఎస్సై వై.జయంతి, సిబ్బంది శ్రీనివాస్, రవీందర్, విజయ్‌కుమార్, పృథ్వీ శ్రీనాథ్, ప్రశాంత్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

మామునూరు : వరంగల్ తిమ్మాపురంలో శ్రీజన చైతన్య పురుషుల పొదుపు సంఘం సభ్యుడు రాయి వెంకటరమణ ఇటీవల మృతి చెందారు. మృతుడి కుటుంబానికి రూ.80వేల బీమా చెక్కును సంఘ అధ్యక్షుడు మాచర్ల రంజిత్‌కుమార్ శనివారం అందజేశారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు బండి శ్యామ్, రాజు, బోగవల్లి మధుకర్‌రావు, మేకల సూరయ్య, ములకలపల్లి విజేందర్, మాచర్ల శ్రీనివాస్, ఇల్లందల వెంకటస్వామి, లక్క రమేష్, కాయిత వెంకటేశ్వర్లు, ఇల్లందుల దేవేందర్, సట్ల భిక్షపతి, చెక్క సుమన్, కల్లెపు రాము పాల్గొన్నారు.

‘అంగన్‌వాడీ’ల్లో వసతులు కరువు

- అధికారుల నిర్లక్ష్యం..!
- చెట్టు కిందే బోధన



చెదలు పట్టి దెబ్బతిన్న అంగన్‌వాడీ సెంటర్



గది దర్వాజా

నర్సంపేట రూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారులకు విద్యాబోధనతోపాటు గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహారం అందించే దిశగా ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ సెంటర్లలో వసతులు కరువయ్యాయి. అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వ పాఠశాలలో గదులు కేటాయించినా మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం గమనార్హం. వేసవి కాలంలో కావడంతో విద్యుత్ సదుపాయం లేక, ఫ్యాన్లు పని చేయకపోవడంతో చిన్నారులకు చెట్టు కిందే పాఠాలు చెబుతూ ఆటలు ఆడిస్తూ భోజనాలు పెడుతున్నారు.

మండలంలోని ముగ్దుంపురంలో ప్రభుత్వం మూడు అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేసింది. ప్రభుత్వ పాఠశాలలో రెండు సెంటర్లకు గదులు కేటాయించగా వాటిలోనే చిన్నారులకు బోధనతోపాటు గర్భిణులకు, బాలింతలకు, కిశోర బాలికలకు పౌష్టికాహారం అందిస్తున్నారు. చిన్నారులకు క్రీడా సామగ్రితోపాటు పుస్తకాలు, పలకలు అంగన్‌వాడీ సెంటర్‌లోనే అందుబాటులో ఉంచారు. వేసవి నేపథ్యంలో చిన్నారులకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బోధన, ఆటలు, ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముగ్దుంపురం ఒకటో సెంటర్‌లో రెండు దర్వాజాలకు చెదలు పట్టి రక్షణ కరువైన దుస్థితి నెలకొంది. ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి సమాచారం అందించడంతో పాఠశాల ఆవరణలోని పైకా భవనాన్ని వంట గది నిమిత్తం విద్యార్థులకు కేటాయించారు. అంగన్‌వాడీ సెంటర్లకు సొంత భవనాలు సమకూర్చినా విద్యుత్ సదుపాయం కల్పించలేదు. దీంతో పైకా భవనం ఎదుట చింత చెట్టు కిందే విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. భోజనాలు, తరగతులు పైకా భవనంలో కొనసాగుతున్నాయి. 3వ నంబర్ అంగన్‌వాడీ కేంద్రానికి పక్కా భవనం నిర్మించినా విద్యుత్ సౌకర్యం కల్పించలేదు, ఫ్యాన్లు ఏర్పాటు చేయలేదు. వసతుల కల్పనలో అధికారుల నిర్లక్ష్యంతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఉన్నతాధికారులు స్పందించి అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుత్, ఇతర సదుపాయాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం



ముగ్దుంపురం స్కూల్ ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రం దర్వాజాలు దెబ్బతిన్న విషయం మా దృష్టికి రాలేదు. అంగన్‌వాడీ సెంటర్లను త్వరలో సందర్శించి వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటాం. అవసరమైతే అన్ని వసతులున్న ప్రైవేటు గది అద్దెకు తీసుకుని అంగన్‌వాడీ సెంటర్ నడిపిస్తాం. వసతుల కల్పనపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తా.

– మాధవి, క్లస్టర్ సూపర్‌వైజర్, నర్సంపేట



చెట్టు కింద కూర్చున్న చిన్నారులు

ఏఈ, అంగన్‌వాడీ టీచర్‌పై కలెక్టర్ ఆగ్రహం

ఖానాపురం : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ శనివారం తనిఖీ చేశారు. ఈడబ్ల్యూఐడీసీ ఆధ్వర్యంలో నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించారు. వాటి రికార్డులు చూస్తుండగా ఒకే ఫొటో పలు ఫైళ్లకు ఉండడంతో ఏఈ అశోక్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా ఎందుకు పెట్టారని ప్రశ్నించడంతో సమయం లేక చేశామని చెప్పగా ఉద్యోగం చేయాలని లేదా అంటూ మండిపడ్డారు. సాయంత్రం 5 గంటల వరకు ఫొటోలు మార్చి తనకు అప్పగించకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కేంద్రంలో గర్భిణులు హాజరుపై టీచర్ మణెమ్మను ప్రశ్నించగా సరైన సమాధానం చెప్పకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. సెంటర్‌లో భోజనం మిగిలిపోతే ఏం చేస్తారని ప్రశ్నించారు. సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదంటూ అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆట వస్తువులు దాచిపెట్టడానికి ఇచ్చిందా అని మందలించారు. మెష్‌డోర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



ఏఈ అశోక్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కలెక్టర్

అంగన్‌వాడీ సెంటర్లలో తనిఖీ

కమలాపురం, దాసరిపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్లను కలెక్టర్ సత్యశారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ సెంటర్లలో చేపట్టిన మరమ్మతులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అంగన్‌వాడీ టీచర్లకు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రాంరెడ్డి, నర్సంపేట ఆర్డీఓ ఉమారాణి, జిల్లా సంక్షేమ అధికారి బి.రాజమణి తదితరులు పాల్గొన్నారు.

బోరు మరమ్మతుల్లో అధికారుల నిర్లక్ష్యం



మరమ్మతుకు గురైన బోరు వద్ద హనుమాన్ భక్తులు

వర్ధన్నపేట : పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలోని బోరు చెడిపోవడం, నల్లా నీరు సకాలంలో రాకపోవడంతో స్థానిక ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. మున్సిపల్ అధికారులు కొద్ది రోజుల క్రితం బావి కేసింగ్ వేసినా మోటారు బిగించకుండా నిర్లక్ష్యం చేయడంతో స్థానిక ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. ఆలయ ఆవరణలో కుటీరం ఏర్పాటు చేసుకున్న 40 మంది హనుమాన్ దీక్షాదారులు రోజుకు మూడు సార్లు స్నానాలు ఆచరించాల్సి వస్తుండగా నీటి కోసం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న సాయిబాబా ఆలయానికి వెళ్లాల్సి వస్తోండడంతో వారు సైతం వేదనకు గురవుతున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వీడి ఆలయ ఆవరణలో బోరు బావికి మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించాలని ఆలయ వీధి ప్రజలు, హనుమాన్ దీక్షాదారులు కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రాల్లో వసతులు తప్పనిసరి

- తహసీల్దార్ ముప్పు కృష్ణ

నల్లబెల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన తాగునీటి, ఇతర వసతులు తప్పనిసరిగా కల్పించాలని తహసీల్దార్ ముప్పు కృష్ణ స్పష్టం చేశారు. స్థానిక రైతు వేదికలో కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు అవసరమైన పరదాలు, తాగునీరు, కుర్చీలు, తూర్పార పట్టే మిషన్, రిజిస్టర్లు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. సమర్థవంతంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని, రైతులకు లబ్ధి చేకూర్చాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు పాటించాల్సిన నియమాలను వివరించారు. నిబంధనలు ఉల్లంఘించినా, రైతులకు ఇబ్బందులు కలిగించినా చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఎస్సై గోవర్ధన్, ఏఓ బన్న రజిత, ఏపీఎం సునీత, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తాహసీల్దార్ కృష్ణ

రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ధ్యేయం



నెక్కొండ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న టీపీసీసీ సభ్యుడు రంజిత్‌రెడ్డి, చైర్మన్ హరీశ్‌రెడ్డి



ఖానాపురం : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రవీందర్‌రావు

- టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ : రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో, అప్పల్‌రావుపేటలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డితో కలిసి రంజిత్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం రంజిత్‌రెడ్డి మాట్లాడారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వ అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సన్నాలపై రూ.500 బోనస్ ఇస్తున్నట్టు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి కృష్ణమీనన్‌రావు, ఏఈఓ వసంత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, నాయకులు యాసం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్, అయోధ్యనగర్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం సన్నాలపై బోనస్ చెల్లిస్తుండటంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతోందన్నారు. కార్యక్రమాల్లో ఏఈఓ నాగరాణి, డైరెక్టర్ సారంగపాణి, మాజీ డైరెక్టర్ అచ్యుత్, నాయకులు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని ముద్దునూరులో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ హింగె రామారావు ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కోరారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, ఏపీఎం రాజ్‌కుమార్, సీసీ బాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పసుల సదానందం, నాయకులు కుమారస్వామి, ఆరోజు రమ, కోరె రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసు

సంగెం : మొరం గడ్డ విషయమై పరస్పర దాడులు చేసుకున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. వివరాలిలా.. మండలంలోని గవిచర్ల గ్రామానికి చెందిన అన్నదమ్ములు రావుల కృష్ణార్జున్, హరికృష్ణ వారి వ్యవసాయ బావి వద్ద ఉన్న మొరం గడ్డ విషయమై పరస్పరం దూషించుకోవడంతోపాటు ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నారు. అలాగే ఒకరిపై మరొకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుల మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

‘ముదిరాజ్ కులస్తులను బీసీ‘ఏ’లోకి మార్చాలి’

నర్సంపేట : ముదిరాజ్ కులస్తులను బీసీ‘ఏ’లోకి మార్చాలని ముదిరాజ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దారం యువరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదిరాజ్ ఆత్మగౌరవ పాదయాత్ర శుక్రవారం రాత్రి రాజుపేట నుంచి మొదలై నర్సంపేటలో ముగిసింది. ఈ సందర్భంగా యువరాజు మాట్లాడారు. ముదిరాజ్ కులస్తులు విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, ఇతర అన్ని రంగాల్లోనూ తీవ్ర వెనుకబాటు తనానికి గురౌతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. ప్రభుత్వం తక్షణమే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, కార్పొరేషన్‌కు వెయ్యి కోట్లు కేటాయించడంతోపాటు 75 శాతం సబ్సిడీపై పథకాలు అమలు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం డివిజన్ అధ్యక్షుడు జినుకల కొమ్మాలు మాట్లాడారు. ముదిరాజ్ కులస్తుల హక్కుల కోసం పోరాడతామని చెప్పారు. ఐక్యపోరాటాలతోనే ముదిరాజ్ కులస్తుల హక్కులు సాధించుకోగలమని, సమస్యలు పరిష్కారమవుతాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు కీసరి వెంకటేశ్వర్లు, మోటం రవి, నూనె నర్సయ్య, ధోని చేరాలు, నరేశ్, మురళీ, కిరణ్, నర్సింగ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ‘చిందు’ నాటక ప్రదర్శన

నర్సంపేట : చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో చిందు కళాకారులు శనివారం ప్రదర్శించిన నాటిక ఆహూతులను అలరించింది. ఐదేళ్లకు ఒకసారి స్థానిక ఎస్సీ కాలనీలో వారు నాటకాన్ని ప్రదర్శించి భిక్షాటన చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలోనే శనివారం ఎస్సీ కాలనీలో శశిరేఖ పరిణయం నాటకాన్ని ప్రదర్శించారు. కాలనీవాసులు వయోభేదం మరచి నాటకాన్ని ఆసక్తిగా తిలకించడం గమనార్హం. ఈ సందర్భంగా చిందు కళాకారుడు గడ్డం వెంకటనర్సు మాట్లాడారు. తమకు పెన్షన్, ఇతర సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో చిందు కళాకారులు గడ్డం శ్రీనివాస్, చంద్రమౌళి, గడ్డం రఘుపతి, గజవెల్లి స్వామి, పంగ వెంకటాద్రి, గడ్డం రామస్వామి, ఫ్రెండ్స్ యూత్ ప్రెసిడెంట్ మాదాసి ప్రవీణ్, బారపాక నవీన్, తదితరులు పాల్గొన్నారు.



నాటకాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు

కాంగ్రెస్ నాయకుడి మృతి



నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కంచ కట్టయ్య(85) శనివారం మృతి చెందాడు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పరిస్థితి విషమించి ఇంటి వద్దే తుది శ్వాస విడిచారు. ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కంచ ప్రభాకర్, నాయకులు మండల రవి, ఉప్పరి కొమురయ్య, తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

రజతోత్సవ సభతో సత్తా చాటుదాం

- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



సంగెం : ప్రభబండి నడుపుతున్న ధర్మారెడ్డి

సంగెం : నేడు (ఆదివారం) హనుమకొండ జిల్లా పరిధిలోని ఎల్కతుర్తిలో తలపెట్టిన బీఆర్ఎస్ రజతోత్సవ సభతో సత్తా చాటుదామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభబండిని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందిందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సారంగపాణి, నాయకులు సుదర్శన్‌రెడ్డి, మల్లయ్య, బాబు, సాగర్‌రెడ్డి, వీరేశం, అనిల్, బాలకృష్ణ, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఊరూవాడా కదలిరావాలి

రాయపర్తి : సభకు ఊరూవాడా కదలిరావాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. మండలంలోని రాయపర్తి, మైలారం, తిర్మలాయపల్లి, గన్నారం, కొండూరు, కేశవాపురం, కొలన్‌పల్లి, బురహాన్‌పల్లి, కాట్రపల్లి, పోతిరెడ్డిపల్లి, పన్యానాయక్‌తండా, మొరిపిరాల, శివరామపురం, వెంకటేశ్వరపల్లి, సన్నూరు, కొండాపురం, ఊకల్, ఏకేతండా, సూర్యతండా, కొత్తూరు, బంధన్‌పల్లి, మహబూబ్‌నగర్, తదితర గ్రామాల్లో నిర్వహించిన వాహనాల ర్యాలీల్లో ఆయన మాట్లాడారు. సభతో సుపరిపాలన పాలన దిశగా కార్యాచరణకు నాంది పలుకనున్నట్టు తెలిపారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, తదితరులు పాల్గొన్నారు.

‘ఇందిరమ్మ’ సర్వే

దుగ్గొండి : మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గుర్తింపు సర్వే ముమ్మరంగా సాగుతోంది. ప్రస్తుతం ఇప్పటికిప్పుడు ముగ్గు పోసుకుని ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులను గుర్తిస్తున్నారు. అధికారులు శనివారం 4 బృందాలుగా సర్వే చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లెక్కల అరుంధతి, ఎంపీఓ శ్రీధర్‌గౌడ్, పీఆర్ ఏఈ రఘు వంశీ, ఏఓ మాధవి, పంచాయతీ కార్యదర్శులు నూనె వేణు, స్రవంతి, రాజమౌళి, కావ్య, అనిల్, సంతోశ్, కొండల్‌రెడ్డి, కవిత తదితరులు పాల్గొన్నారు.



గిర్నిబావిలో సర్వే చేస్తున్న అధికారులు

పంట చేలకు కోతుల బెడద

- రక్షణ కోసం కుక్కల పెంపకం

వర్ధన్నపేట : మండలంలోని కట్ర్యాలలో పంట చేలకు కోతుల బెడద తప్పడం లేదు. రైతులు పంటల రక్షణ కోసం కుక్కలను పెంచుకుంటున్న పరిస్థితి నెలకొంది. గుంపులుగా కోతులు దాడి చేస్తుండడంతో పలుమార్లు రైతులు గాయాలపాలయ్యారు.

కట్ర్యాల గ్రామంలోని డీఫ్లోరైడ్ ప్రాజెక్టు పరిసరాల్లోని సుమారు వంద ఎకరాల్లో దాదాపు 25–30 మంది రైతులు మామిడి, మొక్కజొన్న, కూరగాయలు, తదితర పంటలు పండిస్తున్నారు. కాగా ప్రాజెక్టు నిరుపయోగంగా మారడంతో చెట్లు విపరీతంగా పెరిగి కోతులకు ఆవాసంగా మారింది. ఈ క్రమంలో కోతులు ఆహారం కోసం చెట్లను ఆశ్రయిస్తూనే సమీపంలోని మామిడి, మొక్కజొన్న, ఇతర పంటలపై గుంపులుగా దాడి చేస్తున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు నాశనం అయిపోతుండడంతో రైతులు కుక్కలను పెంచుకునే దిశగా ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో పదుల సంఖ్యలో కుక్కలను పెంచుకుంటూ పంట చేలకు రక్షణ కల్పిస్తుండడం కనపడుతోంది. కోతులు గుంపులుగా పలుమార్లు తమపై దాడి చేసి గాయపర్చాయని పలువురు రైతులు వాపోయారు. ప్రభుత్వం, అధికారులు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



కుక్కలతో పంటలకు కాపలా కాస్తున్న రైతు

పంటల రక్షణ దిశగా..

పంటల రక్షణ దిశగా కుక్కలను పెంచుకుంటున్నాము. కోతుల దాడులతో భారీగా నష్టం వాటిల్లుతోంది. ప్రాజెక్టు పరిసరాలు పిచ్చి చెట్లు ఏపుగా పెరగడంతో అడవిని తలపిస్తున్నాయి. కుక్కలతో పంటలకు కాపు కాయాల్సి వస్తోంది. ప్రభుత్వం, అధికారులు కోతులను అడవులకు తరలించి పంటల రక్షణ దిశగా చర్యలు చేపట్టాలి.

– దూబర్ల ప్రసాద్, రైతు

త్వరలో గ్రామసభ.. నిర్ణయం

పంటలను కోతుల బారి నుంచి కాపాడే దిశగా తహసీల్దార్, ప్రత్యేక అధికారి విజయసాగర్ సూచన మేరకు త్వరలో గ్రామ సభ ఏర్పాటు చేయనున్నాం. ప్రాజెక్టు పరిధిలోని చెట్ల కర్రను కాల్చి బొగ్గుగా చేసి వినియోగించే వారికి అప్పగించే విషయమై మరో వారం రోజుల్లో సభ నిర్వహించి నిర్ణయం తీసుకుంటాం.

– శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి



సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
✆ 9951602875 ✆ 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. రాజు యాదవ్ (S.R) : 9502950309 (వర్ధన్నపేట)
కె. రమేష్ (S.R) : 9441304664 (నర్సంపేట)
పి.చంద్రశేఖర్ (A.C.O) : 9963646944